# దేవుడు మనకు కాపరులను దయచేస్తాడు

## మనం ఒకరినొకరం ప్రేమించడానికి మరియు ఒకరికొకరం పరిచర్య చేయడానికి మన కాపరులు సహాయం చేస్తారు.

**ప్రార్థన :** "మా తండ్రీ, యేసును ప్రేమించే మా స్నేహితులను బట్టి వందనాలు ఇతరులను సేవించడం ద్వారా నిన్ను సేవించడానికి సహాయంచేయి. యేసు పేరట వేడుకొంటున్నాం. ఆమేన్."

**లూకా 15:1–7** చదివి, బలహీనులు మరియు నశించిపోయిన వారి యెడల దైవభక్తిగల నాయకులు ఎలా శ్రద్ధ తీసుకొంటారో కనుక్కోండి.

మంచి కాపరి **కథను చెప్పండి.** టీచర్ గానీ లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి మంచి కాపరి కథను చెప్పాలి. లూకా 15:1–7.

కథ చెప్పిన తర్వాత క్రింది **ప్రశ్నలడగండి.**



- యేసు చెప్పే మాటలను వినడానికి ఇష్టపడిందెవరు? *(యేసు ఈ లోకంలో జీవించినప్పుడు, పన్ను వసూలుచేసే సుంకపు దారులందరూ దాదాపుగా చెడ్డవారే)*
- యేసును చూసి అసూయపడుతూ ఆయనను గూర్చి ఎప్పుడూ చెడు మాట్లాడిన వారెవరు *(పరిసయ్యులు పైకి మాత్రమే భక్తిగలవారనీ, అందరూ తమను మెచ్చుకోవాలని అనుకొనేవారనీ కాని వారి హృదయాలలో దాదాపుగా అందరూ చెడ్డవారేనని వివరించాలి)*
- కాపరి తన గొర్రెలను లెక్కించినప్పుడు ఎన్ని తక్కువగా ఉన్నాయి?
- తప్పిపోయిన, ఒక గొర్రెను గూర్చి కాపరి ఏం చేశాడు?
- తప్పిపోయిన తన గొర్రె దొరికినప్పుడు ఆ కాపరి ఏం చేశాడు?

తప్పిపోయిన గొర్రె కథను **నాటికగా ప్రదర్శించండి.** దానిని ముందుగా అభ్యాసంచేసి ఆరాధన సమయంలో పెద్దల ముందు ప్రదర్శించండి.

- ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా పెద్దవారు కాపరి పాత్ర ధరించాలి.
- మిగిలిన పిల్లలు, పొరుగు వారు, గొర్రెలు మరియు తప్పిపోయిన గొర్రె పాత్రలు ధరించాలి.

**కాపరి, గొర్రెలు మరియు తప్పిపోయిన గొర్రె :** మెల్లిగా గదిలో ఒక మూల నుండి ఇంకో మూలకు వెళ్ళి మోకాళ్ళు మోచేతుల మీద నడుస్తూ, గొర్రెల వలె శబ్దాలు చేయాలి.

**తప్పిపోయిన గొర్రె :** కొద్దిగా వెదకబడాలి. తర్వాత హఠాత్తుగా తలలేపి వేరే వైపుకు వేగంగా పరుగెత్తాలి. తర్వాత కనబడకుండా పోవాలి.

**కాపరి :** గొర్రెల వైపు చూస్తూ వాటిని లెక్కించాలి. తర్వాత గట్టిగా అరే ఒక గొర్రె లేదు అనాలి.

(చుట్టూ చూస్తూ కుర్చీల వెనకా, బల్లల వెనకా వెదకాలి)

**పొరుగువారు :** (గట్టిగా) దేనికోసం వెదుకుతున్నావ్?

**కాపరి :** నా గొర్రెపిల్ల తప్పిపోయింది దానిని వెదకాలి అంటూ మరికొంత సేపటికి గొర్రెవెళ్ళిన వైపు వెళ్ళాలి. దానిని తీసుకొని రావాలి. (వీలైతే ఎత్తుకొని రావాలి. తర్వాత సంతోషంగా తన పొరుగు వారితో తప్పిపోయిన నా గొర్రె దొరికింది. రండి నాతోపాటు మీరు సంతోషించండి.

**పొరుగువారు :** గట్టిగా సంతోషాన్ని వ్యక్తపర్చి కాపరితో పాటు నడిచి వెళ్ళాలి.

- ఈ కథను గూర్చి తాము సిద్ధపర్చుకొన్న ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగాలి. పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలనే అడగవచ్చు.

ఒక గొర్రె **పటం గీయండి.** పిల్లలు దాన్ని చూస్తూ గీయాలి. పిల్లలు ఆ పటాలను పెద్దలకు చూపించి, మనం దేవుని గొర్రెలమని మన కొరకు ప్రాణం పెట్టిన యేసు మన మంచికాపరి అని వివరించాలి.



**కవిత :** కీర్తన 78:2, 4, 52 మరియు 72 వచనాలను నలుగురు పిల్లలు ఆరాధన సమయంలో కంఠత చెప్పాలి.

"నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను
పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను
యెహోవా స్తోత్రార్హ క్రియలను ఆయన బలమును
ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను దాచకుండ
వాటిని వారి పిల్లలకు మేము చెప్పెదము
అయితే గొర్రెలవలె ఆయన తన ప్రజలను తోడుకొని పోయెను
ఒకడు మందను నడిపించునట్లు అరణ్యములో ఆయన వారిని నడిపించెను
తన దాసుడైన దావీదును కోరుకొని....తన
స్వాస్థ్యమైన ఇశ్రాయేలును మేపుటకై ఆయన అతని రప్పించెను.
అతడు యదార్థ హృదయుడై వారిని పాలించెను
కార్యముల యందు నేర్పరియై వారిని నడిపించెను.



పోగొట్టుకొన్న నాణెం **ఉపమానాన్ని** ప్రదర్శించండి.

- ఒక పెద్ద బిడ్డ లూకా 15:8–10 వచనాలు చదవాలి. అదే సమయంలో ఒక అమ్మాయి తాను పోగొట్టుకొన్న దేనినో వెదుకుతున్నట్టు గది అంతా తిరగాలి.
- వాక్య భాగం చదవడం అయిపోయేటప్పుటి ఆ అమ్మాయి చీపురు తెచ్చి గది ఊడ్చినట్లు చేయాలి.

- హఠాత్తుగా ఆ అమ్మాయికి నాణెం దొరుకుతుంది. చీపురక్కడ పడేసి ఆనందంతో గంతులేస్తుంది.



**కంఠత వాక్యం : యోహాను 10:27** పెద్ద పిల్లలు **యోహాను 10:27,28** కంఠస్థం చేయాలి.

**ప్రార్థన :** "తండ్రీ, ఒకరినొకరం జాగ్రత్తగా చూచుకోవడానికి మరియు ఒకరి పట్ల ఒకరం శ్రద్ధ కలిగి ఉండడానికి మాకు సహాయంచేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net